TEL : T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు  తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను.
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

సంపుటి : 01 సంచిక : 238 | ఆదివారం 04-05-2025 | పబ్లిషర్ హైదరాబాద్ | పేజీలు 5 | వెల-5

## తెలంగాణలో నాలుగు రోజులు వానలే.. హెచ్చరించిన వాతావరణశాఖ..!



తెలంగాణలో ఓ వైపు ఎండలు దంచికొడుతున్నాయి. అదే సమయంలో మరికొన్ని జిల్లాల్లో ఈదురుగాలులతో వర్షాలు కురుస్తున్నాయి. దాంతో రాష్ట్రంలో భిన్న వాతావరణం ఏర్పడుతున్నది. పొద్దంతా ఎండలు దంచికొడుతుండగా.. సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం మారిపోయి వర్షం కురుస్తున్నది. మరో రాబోయే రెండురోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతల్లో పెద్దగా మార్పులు ఉండవని..

2 లో

# కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం.. తెలంగాణలో రేషన్ పండగ..

తెలంగాణలోని రేషన్ షాపుల్లో పండగ వాతావరణ నెలకొంది. ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు.. అలాగే లబ్దిదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్న సంగతి తెలిసిందే. ప్రభుత్వం దశల వారీగా అర్హులకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తోంది. దీంతో లబ్దిదారుల సంఖ్య పెరగడంతో సన్నం బియ్యం సప్లై కూడా నెలనెలకు పెరుగుతోంది.
రాష్ట్రంలో కొత్తగా 11లక్షలకు పైగా లబ్దిదారులు చేరారు. పాత కార్డుల్లో అదనంగా 10 లక్షల 12 వేల 199 పేర్లు నమోదయ్యాయి. వీరి చేరికతో రాష్ట్రంలో లబ్ధిదారుల సంఖ్య రెండు కోట్లు దాటింది. 31 వేల కుటుంబాలు అర్హులుగా గుర్తించింది ప్రభుత్వం.
నెలనెలకు పెరుగుతోన్న లబ్ధిదారుల సంఖ్యతో సన్నం బియ్యం సప్లై పెరుగుతోంది. జనవరిలో లక్షా 79 వేల 175 టన్నుల బియ్యం పంపిణీ చేయగా..ఫిబ్రవరిలో లక్షా 79 వేల 723 టన్నులు. మార్చిలో లక్షాల 80 వేల 5 టన్నుల బియ్యం సరఫరా చేయగా..మేలో కోటి 80 లక్షల టన్నులకు చేరింది.



## ధాన్యం దిగుబడిలో దేశంలోనే తెలంగాణ టాప్: మంత్రి ఉత్తమ్



ధాన్యం దిగుబడిలో దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో ఉందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. రైతుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న సానుకూల వైఖరికి ధాన్యం దిగుబడే

2 లో

## ఉగ్రవాదులు, వారి మద్దతుదారులపై కఠిన చర్యలు: పహల్గాం దాడిపై మోదీ వ్యాఖ్యలు

ఉగ్రవాదులు, వారికి మద్దతిస్తున్న వారిపై నిర్ణయాత్మక చర్యలు తీసుకుంటామని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు.

దిల్లీ: ఉగ్రవాదం మానవాళికి అతిపెద్ద ముప్పు అని ప్రధాని మోదీ అన్నారు. దాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. భారత పర్యటనలో ఉన్న అంగోలా అధ్యక్షుడు జువా లోరెన్సోతో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. అనంతరం వీరిద్దరూ కలిసి సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా పహల్గాం ఉగ్రదాడి ఘటనను మోదీ ప్రస్తావించారు.



2 లో

# పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం

పేదోడి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ ఏడాది రూ.22వేల కోట్లతో 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తామని ప్రకటించారు. పైలట్ గ్రామాల్లో ఇళ్ల నిర్మాణం చురుగ్గా జరుగుతోందని అన్నారు. మిగిలిన గ్రామాల్లో లబ్ధిదారుల ఎంపిక కొద్ది రోజుల్లోనే పూర్తి చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్స్ లో శిక్షణ పొందిన అసిస్టెంట్ ఇంజనీర్లకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శనివారం సర్టిఫికెట్లు అందజేశారు. హౌసింగ్ కార్పొరేషన్‌లో 350 మంది ఔట్ సోర్సింగ్ అసిస్టెంట్ ఇంజనీర్లను తెలంగాణ ప్రభుత్వం నియమించింది. హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్లకు ఆరు రోజులపాటు అధికారులు శిక్షణ ఇచ్చారు. శిక్షణ పూర్తి చేసుకున్న అసిస్టెంట్ ఇంజనీర్లకు సర్టిఫికెట్లు-అందజేశారు. అలాగే స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో 21 మందికి ప్రభుత్వం పదోన్నతులు కల్పించింది. గ్రేడ్ -2లో పనిచేస్తున్న10 మంది సబ్ రిజిస్ట్రార్లను గ్రేడ్-1కి, సీనియర్ సహాయకులుగా పనిచేస్తున్న 11 మందికి గ్రేడ్-2 పదోన్నతులు కల్పించింది. పదోన్నతులు పొందిన ఉద్యోగులకు సర్టిఫికెట్లను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అందజేశారు. ఈ సందరభంగా మంత్రి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లలో ఎక్కడ అవినీతి జరిగినా సహించేది లేదన్నారు. అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తామన్నారు.

పేజి 2లో




**అవినీతికి చోటు లేకుండా కఠిన చర్యలు**
**పేదలకే ఇళ్లు దక్కేలా చూసే బాధ్యత మీదే**
**యువ ఇంజనీర్లకు మంత్రి పొంగులేటి సూచన**

## హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

**కులగణన అంతా తప్పుల తడక వ్యవహారం**
**మండిపడ్డ ఎంపి డికె అరుణ**



కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఏ హామీలు కూడా పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ డీకే అరుణ అన్నారు. శనివారం మహబూబ్‌నగర్ జిల్లా బీజేపీ పార్టీ కార్యాలయంలో ఎంపీ డీకే అరుణ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ..ప్రజల ఆకాంక్ష మేరకు బీజేపీ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు.

2లో

## గొర్రెల స్కామ్

**నిందితులను వదలం: సీతక్క**





గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో స్కీముల పేరుతో స్కాములు చేసిన వారిని వదలమని మంత్రి సీతక్క హెచ్చరించారు. గొర్లు, చేపల పథకంలో సహా ఎందులో అవినీతి జరిగినా వదలమని అన్నారు. శనివారం కొత్తగూడ మండలం బత్తులపల్లిలో మంత్రి సీతక్క పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడారు.

2లో

## నరేగా పని దినాలను 6.5 కోట్లకే పరిమితం చేయడంపై హరీశ్‌రావు ఆగ్రహం



హైదరాబాద్ : రాష్ట్రానికి మంజూరైన నరేగా పని దినాలను కేంద్ర ప్రభుత్వం సగానికి తగ్గించడం శోచనీయం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. 2024-25లో 12.22 కోట్ల పని దినాలను మంజూరు చేసింది. ఈ ఏడాది 6.5 కోట్ల పని దినాలకే పరిమితం చేసింది. రేవంత్ రెడ్డి 42 సార్లు ఢిల్లీకి చక్కర్లు కొట్టినా సాధించిందేమీ లేదు అని హరీశ్‌రావు మండిపడ్డారు. కాంగ్రెస్, బీజేపీకి చెరో 8 మంది ఎంపీలున్నా ప్రయోజనం లేదు. తెలంగాణకు జరిగే అన్యాయంపై స్పందించకపోవడం దుర్మార్గం. 4 నెలలుగా ఉపాధి హామీ కూలీలకు వేతనాలు చెల్లించడం లేదు. వారి జీవితాలతో ప్రభుత్వం ఆడుకుంటున్నది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నాయి. కేంద్రం వెంటనే నరేగా పని దినాలను పెంచాలి. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 4 నెలల జీతాలు చెల్లించాలి అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## హైదరాబాద్-విజయవాడ మధ్య ఆరులైన్ల రహదారికి ప్రయత్నాలు!: కిషన్‌రెడ్డి



మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రోడ్ల నిర్మాణం వేగవంతమైందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. గత పదేళ్లుగా జాతీయ రహదారులను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.

2లో

# ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌తో ఆలస్యం

**సన్నం బియ్యం పంపిణీపై మంత్రి పొన్నం వెల్లడి**
**హిమాయత్ నగర్‌లో బియ్యం పంపిణీ ప్రారంభించిన మంత్రి**



2లో

ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ వల్లే హైదరాబాద్‌లో రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ ఆలస్యమైందని హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం హిమాయత్ నగర్ ఆదర్శ బస్తీలో పౌరసరఫరాల దుకాణం 602లో లబ్ధిదారులకు సన్న బియ్యం ఆయన సన్న బియ్యం పంపిణీ చేశారు. అనంతరం నారాయణగూడ గాంధీ కుటీర్ వద్ద సన్న బియ్యం లబ్ధిదారుడు ఇంట్లో భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ.. భారతదేశంలో మొదటిసారి ధనవంతుడు, పేదవాడు అనే తేడా లేకుండా.. అందరూ సన్న బియ్యం తినాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఉగాది పండగ నుంచి సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిందని తెలిపారు. రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయమని.. ఈ పథకం పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతోందన్నారు.

# సంపాదకీయం

## భారతీయులకు పహల్గాం పరీక్ష

పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడి అనంతరం కశ్మీరీల మానవీయ ప్రవర్తన ప్రజాస్వామిక విలువలను ప్రతిబింబించింది. విభజన కాలంలో కశ్మీర్ లోయలో మత సామరస్యాన్ని కాపాడిన కశ్మీరీలు, పహల్గాం ఘటనలోనూ తమ మానవత్వాన్ని ప్రదర్శించారు.

విషాదం నడుమ భరోసాకు ఆలంబన లభించడం నిస్సందేహంగా ఉదాత్త భావోద్వేగాన్ని కలిగిస్తుంది. పహల్గాంలో ఉగ్రవాదులు హతమార్చిన పర్యాటకులలో ఒకరు కేరళవాసి ఎన్. రామచంద్రన్. ఆయన కుమార్తె ఆరతీ శరత్ స్వస్థలానికి తిరిగివచ్చిన అనంతరం ఆ కష్ట సమయంలో తనకు అవసరమైన సహాయాన్ని ఇద్దరు యువకుల నుంచి ఎలా పొందిందీ చాలా ఉద్వేగంతో చెప్పారు. ఆమె మాటలను 'ది హిందూ' ఇలా ఉటంకించింది: 'ముసాఫిర్, మరో స్థానిక డ్రైవర్ సమీర్ చివరివరకు నాతోనే ఉన్నారు. ఆస్పత్రిలో శవాల గది వెలుపల తెల్లవారుజాము 3 గంటలదాకా నిలబడి ఉన్నప్పుడు కూడా వారు నా పక్కనే ఉన్నారు. వారిరువురూ నన్ను ఒక చెల్లెలుగా ఆదరించారు. కశ్మీర్ నాకు ఇద్దరు సోదరులను ఇచ్చింది'. పహల్గాంలో 26 మంది అమాయకులను బలిగొన్న ఉగ్రవాదుల రాక్షసచర్యకు సమస్త కశ్మీర్ ప్రజలు ప్రతిస్పందించిన తీరుకు ముసాఫిర్, సమీర్ ప్రతినిధులని పలు దినపత్రికలలో వెలువడిన వార్తా కథనాలు ధ్రువీకరించాయి. ఘటన ప్రదేశంలో ఉన్న పలువురు పర్యాటకులను కశ్మీరీ గైడ్‌లు స్వయంగా సురక్షిత ప్రదేశాలకు తీసుకువెళ్లారు. తన వృత్తి సహచరుల వలే ముస్లిం మతస్తుడు అయిన ఒక గైడ్‌ను ఉగ్రవాదులు హతమార్చారు. భయాందోళనలలో ఉన్న పర్యాటకులకు ముస్లిం మతాచార్యులు మసీదులలో ఆశ్రయం కల్పించారు.

ఆ క్లిష్ట సమయంలో టాక్సీ డ్రైవర్లు డబ్బులు తీసుకోకుండా పర్యాటకులను వారి వారి హోటళ్లకు, విమానాశ్రయానికి తీసుకువెళ్లారు. పహల్గాం ఘటన మరుసటి రోజు కశ్మీర్ అంతటా ప్రజలు సంపూర్ణ హర్తాళ్ పాటించారు. ఉగ్ర హింసాకాండ బాధితులకు సంతాపంగా దుకాణాలు, హోటళ్లు, పాఠశాలలు, కళాశాలలు అన్నిటినీ మూసివేశారు. పాలక ప్రతిపక్షాలతో పాటు అన్ని రాజకీయ పార్టీలు ఉగ్రవాదులను, సరిహద్దుల ఆవల నుంచి వారికి మద్దతునిస్తున్న వారి అమానుషత్వాన్ని ఖండిస్తూ ర్యాలీలు నిర్వహించాయి. ఉగ్రవాద దాడి సందర్భంలో కశ్మీరీల మానవీయ ప్రవర్తనా ఉదంతాలు చరిత్రకారుడినైన నాకు దేశ విభజన వెనువెంటనే కశ్మీర్ లోయపై పాకిస్థాన్ ప్రప్రథమంగా దాడి చేసినప్పుడు సమస్త కశ్మీరీలు ఎలా ఆదర్శపూర్వకంగా వ్యవహరించిందీ గుర్తుచేశాయి. 1947 శరత్కాలంలో దేశ వ్యాప్తంగా అనేక ప్రాంతాలలో, తూర్పు, పశ్చిమ పంజాబ్‌లలో మతోన్మాద హింసాకాండ తీవ్ర స్థాయిలో జరుగుతుండగా కశ్మీర్ సంపూర్ణంగా మత సామరస్యానికి నెలవుగా ఉన్నది. ముస్లింలు, హిందువులు, సిక్కులు దృఢ సంఘీభావంతో సమైక్యంగా దురాక్రమణదారును ఎదుర్కొన్నారు. పహల్గాంలో హిందువులను లక్ష్యంగా చేసుకోవడం ద్వారా ఉగ్రవాదులు దేశవ్యాప్తంగా ముస్లింలకు హిందువులు పూర్తిగా వ్యతిరేకులు అవుతారని, మత ఘర్షణలు ప్రజ్వరిల్లుతాయని భావించారు. ఈ లక్ష్య సాధనలో వారు కనీసం కశ్మీర్‌కు సంబంధించినంత వరకు విఫలమయ్యారు. సరే ఆ విషాద ఘటన అనంతరం మన దేశంలోని ఇతర రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో నివసిస్తున్నవారూ కశ్మీరీల వలే ప్రవర్తించారా? రాజస్థాన్‌లో ఒక బీజేపీ ఎమ్మెల్యే శుక్రవారం ప్రార్థనల సమయంలో ఓ మసీదులోకి వెళ్లి 'జై శ్రీరామ్ 'అని అరిచాడు. '

పాకిస్థాన్ మూర్దాబాద్' అని రాసి ఉన్న ప్లకార్డును ప్రదర్శించాడు. అస్సోంలో బీజేపీ ముఖ్యమంత్రి రాజకీయ ప్రత్యర్థులను అరెస్ట్ చేయించేందుకు చొరవ చూపాడు. ఆ రాజకీయ ప్రత్యర్థులు 'భారత్ వ్యతిరేకులు' అనీ అస్సోం రాష్ట్ర పాలనా యంత్రాంగం ఆరోపించింది. సామాజిక మాధ్యమాలలో కూడా అటువంటి ఆరోపణలే చేసింది. మధ్యప్రదేశ్‌లో ముస్లిం మతస్తుడైన కాంగ్రెస్ ఎమ్మెల్యేకు, అజ్ఞాత వ్యక్తుల నుంచి చంపివేస్తామనే బెదిరింపులు వచ్చాయి. గుజరాత్‌లో 'చొరబాటుదారులు' అనే ఆరోపణతో వందలాది వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిజానికి వారిలో అత్యధికులు నికార్సైన భారత పౌరులు. ఉత్తర్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్‌లలో మితవాద వర్గాల గూండాలు కశ్మీరీ విద్యార్థులు హాస్టళ్లను వీడిపోయేలా బలవంతపెట్టారు. చాలా మంది కశ్మీరీ విద్యార్థులు విద్యాభ్యాసాన్ని విరమించి తమ స్వస్థలాలకు వెళ్లిపోతున్నారు. ముస్సోరిలో కశ్మీరీ శాలువాల విక్రేతలు తమ వ్యాపారానికి స్వస్తి చెప్పి కశ్మీర్‌కు వెళ్లిపోయారు. ఇప్పుడు కేంద్ర పాలిత ప్రాంతంగా ఉన్న కశ్మీర్‌లో పహల్గాం ఘటనతో ఎటువంటి సంబంధంలేని ఎంతో మందిని అరెస్ట్ చేశారు. బుల్డోజర్లతో పలువురి కూల్చి వేశారు. ఈ చట్ట విరుద్ధ చర్యలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. పహల్గాం ఘటన అనంతరం ప్రధానమంత్రి తన తొలి బహిరంగ ఉపన్యాసాన్ని బిహార్‌లో వెలువరించడం నిరుత్సాహం కలిగిస్తోంది. మరికొద్ది నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాష్ట్రంలో ప్రధాని ఆ ఉపన్యాసం చేయడం గమనార్హం. ఆ ఉపన్యాసంలోను, ఆ తరువాత 'మన్ కి బాత్' ప్రసంగంలోను ఆసేతు హిమాచలం అన్ని భాషల వారూ పహల్గాం ఘటనను ముక్తకంఠంతో ఖండించారని పేర్కొన్నారు. ఈ దేశంలో బహుళ మతాలు విలసిల్లుతున్నాయని, ఆ మత బాహుళ్యం మన దేశానికి ఒక విశిష్టతను సమకూర్చుతుందనే వాస్తవాన్ని ఆయన అంగీకరించి ఉన్నట్టయితే ఉదాత్త రాజనీతిజ్ఞత అయివుండేది.

మతాలకతీతంగా సమస్త ప్రజలూ పహల్గాం ఘటనను ఖండించారనే విషయాన్ని ఆయన ప్రస్తావించలేదు. ముఖ్యంగా ఘటన సందర్భంలోనూ, ఆ తరువాత కశ్మీరీలు మానవీయంగా వ్యవహరించిన వైనం ఆయనకు తెలీకుండా ఎలా ఉంటుంది? ఉగ్రవాద ఘటనపై చర్చించేందుకు జరిగిన అఖిలపక్ష సమావేశానికి ప్రధానమంత్రి హాజరుకాకపోవడం ప్రజాస్వామిక కార్యసరళి పట్ల ఆయన నిర్లక్ష్య వైఖరిని స్పష్టంగా సూచించింది. ప్రధానమంత్రి భాషా వైవిధ్యాన్ని గౌరవించారుగానీ మత బహుళత్వాన్ని విస్మరించారు (ఇతర బీజేపీ నాయకులు మరింత సంకుచితత్వంతో వ్యవహరించారు. వారి దృష్టిలో హిందీయే సర్వోన్నత భాష, హిందూమతమే సర్వోన్నత మతం). ఈ దృష్ట్యా, పహల్గాం మారణకాండకు వ్యతిరేకంగా సమస్త భారతీయులు మతాలకతీతంగా సమైక్యంగా నిలబడ్డారని రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ప్రకటించడం ఉత్సాహజనకంగా ఉన్నది. సరిహద్దు ఆవలివైపువారి అండదండలతో గతంలో సంభవించిన ఉగ్రవాద దాడుల వలే పహల్గాం ఘాతుకం కూడా రెండు పరీక్షలు పెట్టింది. ఒకటి భారత రాజ్యవ్యవస్థకు, రెండోది భారత ప్రజలకు. ప్రజాస్వామ్య రాజ్యాంగ విలువలు, బహుత్వవాద సంప్రదాయాలను సమర్థించే ఆలోచనాపరుడుగా పహల్గాం ఘటనకు సహచర పౌరులు ఎలా ప్రతిస్పందించాలనే విషయమై నాకు స్పష్టమైన భావాలు, అభిప్రాయాలు ఉన్నాయి. అవి చాలా వరకు జవహర్‌లాల్ నెహ్రూ భావాలతో ఏకీభవిస్తాయి. దేశ విభజన అనంతరం రెండు నెలలకు అక్టోబర్ 15, 1947న రాష్ట్రాల ముఖ్యమంత్రులకు రాసిన లేఖలో నెహ్రూ ఇలా పేర్కొన్నారు: 'మన దేశంలో ముస్లిం మైనారిటీ ప్రజలు చాలా పెద్ద సంఖ్యలో ఉన్నారు. వారు, ఈ దేశం నుంచి వెళ్లి పోదల్చుకున్నప్పటికీ ఎక్కడికీ వెళ్లలేని పరిస్థితి వారిది. వారు ఈ దేశంలోనే నివసించాలి. పాకిస్థాన్ ఎంతగా రెచ్చగొట్టినా, ఆ దేశంలోని ముస్లిమేతరులను ఎంతగా వేధింపులకు గురి చేస్తున్నా మనం మాత్రం మన దేశంలోని ముస్లిం మైనారిటీలను గౌరవాదరాలతో చూడాలి. వారికి పూర్తి భద్రత కల్పించాలి. ఒక ప్రజాస్వామిక రాజ్యంలో పౌరులకు ఉండే హక్కులు అన్నిటినీ మన ముస్లిం మైనారిటీలకు కల్పించాలి'. నెహ్రూ ఇప్పుడు చాలా నిందలు ఎదుర్కొంటున్న నాయకుడు. ఆయనను అపఖ్యాతిపాలు చేసేందుకు ప్రస్తుత పాలకులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఆయన అనుసరించిన ఆర్థిక, దౌత్య విధానాలలో లొసుగులు ఉండవచ్చుగానీ భాషా, మతపరమైన బహుళతత్వాన్ని కాపాడడంలో ఆయన నిబద్ధత, దార్శనికత వర్తమాన భారతదేశానికి మరింతగా అవసరం.

## ధాన్యం దిగుబడిలో దేశంలోనే తెలంగాణ టాప్: మంత్రి ఉత్తమ్

మొదటిపేజీ తరువాయి

హనుమకొండ: ధాన్యం దిగుబడిలో దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో ఉందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. రైతుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న సానుకూల వైఖరికి ధాన్యం దిగుబడే నిదర్శనమని చెప్పారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నీటిపారుదల, పౌరసరఫరాల శాఖలపై హనుమకొండ కలెక్టరేట్‌లో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం పంపిణీని చరిత్రాత్మక అంశంగా పేర్కొన్నారు.

సన్నబియ్యం పంపిణీకి మించిన సంక్షేమ పథకం మరొకటి లేదన్నారు. అర్హులైన పేదలందరికీ ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తామని తెలిపారు. దేవాదుల ప్రాజెక్టు పూర్తి చేయాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. తాము అధికారంలోకి వచ్చాక నీటిపారుదల శాఖను ప్రక్షాళన చేస్తున్నట్లు తెలిపారు. ఈ శాఖలోని అన్ని సమస్యలను రెండేళ్లలో అధిగమిస్తామన్నారు. సీతమ్మసాగర్‌కు 68 టీఎంసీల గోదావరి జలాలు కేటాయించామన్నారు. కేంద్రంతో అనేక సార్లు చర్చించి నీటి వాటాను దక్కించుకున్నట్లు ఉత్తమ్ తెలిపారు.చ

## హైదరాబాద్-విజయవాడ మధ్య ఆరులైన్ల రహదారికి ప్రయత్నాలు!: కిషన్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రోడ్ల నిర్మాణం వేగవంతమైందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. గత పదేళ్లుగా జాతీయ రహదారులను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. తెలంగాణ 33 జిల్లాల్లో 32 జిల్లాల నుంచి జాతీయ రహదారులు వెళ్తున్నట్లు చెప్పారు.

"రోడ్లు అభివృద్ధి చెందినప్పుడే పెట్టుబడులు వస్తాయి. రహదారుల అనుసంధానం అన్నిటికంటే ముఖ్యమైనది. అందుకే వాజ్‌పేయీ హయాంలో ఎన్డీయే ప్రభుత్వం 'స్వర్ణ చతుర్భుజి' పథకాన్ని తీసుకొచ్చింది. 2004లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం దానిని నిలిపివేసింది. రోడ్ల నిర్మాణంపై రూ.లక్షల కోట్లు ఎందుకని ఆనాడు విమర్శించారు. 2014లో తెలంగాణలో 2,500 కి.మీ మేర జాతీయ రహదారులు ఉండేవి. పదేళ్ల తర్వాత అవి 5,200 కిలోమీటర్లకు చేరుకున్నాయి.

తెలంగాణలో రింగ్ రోడ్ల అభివృద్ధి జరుగుతోంది. అనుసంధానం కోసం మోదీ ప్రభుత్వం ఎక్కువ నిధులు ఖర్చు పెడుతోంది. పెట్టుబడులు వచ్చే అవకాశం ఉన్న అన్ని ప్రాంతాలకు రహదారులు నిర్మిస్తున్నాం. హైదరాబాద్-శ్రీశైలం మధ్య ప్రయాణ సమయం తగ్గించేలా రోడ్ల నిర్మాణం చేపడుతున్నాం. హైదరాబాద్-విజయవాడ మధ్య ఆరు లైన్ల రహదారికి యత్నిస్తున్నాం" అని కిషన్‌రెడ్డి తెలిపారు.

## ఉగ్రవాదులు, వారి మద్దతుదారులపై కఠిన చర్యలు: పహల్గాం దాడిపై మోదీ వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి

"ఉగ్రవాదం మానవాళికి అతిపెద్ద ముప్పు. పహల్గాం దాడి నేపథ్యంలో సీమాంతర ఉగ్రవాదంపై భారత్ చేస్తున్న పోరాటానికి అంగోలా మద్దతు పలికింది. అందుకు ఆ దేశానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఉగ్రవాదులు, వారికి మద్దతు ఇచ్చేవారిపై కఠినమైన, నిర్ణయాత్మక చర్యలు తీసుకోవడానికి మేం కట్టుబడి ఉన్నాం" అని మోదీ పునరుద్ఘాటించారు.

పాక్‌కు మరో షాక్.. ఆ దేశం నుంచి దిగుమతులపై నిషేధం

ఇటీవల బిహార్‌లో జరిగిన కార్యక్రమంలోనూ మోదీ పహల్గాం దాడి గురించి ప్రస్తావిస్తూ గట్టి హెచ్చరికలు చేసిన సంగతి తెలిసిందే. "పహల్గాం ఉగ్రదాడి వెనక ఉన్నవారు.. కుట్రలో భాగమైన వారికి ఊహకందని రీతిలో శిక్ష విధిస్తాం. ప్రతి ఉగ్రవాదిని గుర్తించి, ట్రాక్ చేసి, శిక్షిస్తామని యావత్ భారతీయులకు హామీ ఇస్తున్నా" అని అన్నారు.

ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బైసరన్‌లో ముష్కరులు మారణహోమానికి పాల్పడిన సంగతి తెలిసిందే. సైనిక దుస్తుల్లో వచ్చినవారు పర్యాటకులను చుట్టుముట్టి అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 25 మంది పర్యాటకులు, ఓ కశ్మీరీ యువకుడు ప్రాణాలు కోల్పోయారు.

## పాక్‌పై భారత్ కఠిన చర్యలు.. అన్ని రకాల మెయిల్స్, పార్సిళ్ల ఎక్స్ఛేంజీ నిలిపివేత



ఇంటర్నెట్ డెస్క్: పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్ పాకిస్థాన్‌పై దౌత్య, వాణిజ్య పరమైన పలు కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా పాక్‌కు మరో షాక్ ఇచ్చింది. ఆ దేశం నుంచి వాయు, ఉపరితల మార్గాల ద్వారా భారత్‌కు వచ్చే అన్ని రకాల మెయిల్స్, పార్సిళ్ల ఎక్స్ఛేంజీ నిలిపివేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఆ దేశం నుంచి భారత్‌కు వచ్చే అన్ని ప్రత్యక్ష, పరోక్ష దిగుమతులపై నిషేధం విధించిన అనంతరం ఈ నిర్ణయాన్ని వెల్లడించింది.

మరోవైపు, పాకిస్థాన్‌తో సముద్ర రవాణా మార్గాలను భారత్ మూసివేసింది. ఆ దేశ జెండాతో ఉన్న ఓడలు భారత పోర్టుల్లోకి రాకుండా కేంద్రం నిషేధం విధించింది. ఈ ఆంక్షలు తక్షణమే అమల్లోకి వస్తాయని వెల్లడించింది. అటు భారత ఓడలు కూడా పాక్ పోర్టుల్లోకి వెళ్లకూడదని స్పష్టం చేసింది. ఇప్పటికే పాక్ విమానాలకు మన గగనతలాన్ని మూసివేసిన సంగతి తెలిసిందే. అంతే కాకుండా పాకిస్థాన్‌కు ఎలక్ట్రానిక్స్, ఈ-కామర్స్ వస్తువుల ఎగుమతిని పరిమితం చేయాలని భారత్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. వాటిపై ఆంక్షలు విధించే దిశగా యోచన చేస్తున్నట్లు సమాచారం.

పాక్‌కు మరో షాక్.. ఆ దేశం నుంచి దిగుమతులపై నిషేధం

పహల్గాం లో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన పాశవిక దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోవడంతో భారత్ ఈ చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా మొదట సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేయడంతో పాటు పాక్ పౌరులు తక్షణమే భారత్‌ను విడిచివెళ్లాలని ఆదేశించింది. దాయాది దేశంపై ఆర్థిక దాడులకూ ప్రణాళికలు రచిస్తోంది. ఎఫ్ఏటీఎఫ్ గ్రే లిస్టులోకి మళ్లీ పాకిస్థాన్‌ను తీసుకువచ్చేలా చేయడం అందులో ఒకటి కాగా.. పాకిస్థాన్‌కు సహాయ ప్యాకేజీ ప్రకటించిన అంతర్జాతీయ ద్రవ్య నిధిపై ఒత్తిడి పెంచడం మరొకటి. ఈ రెండింటిలో భారత్ విజయం సాధిస్తే.. అది పాకిస్థాన్‌కు శరాఘాతమే

## పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం

మొదటిపేజీ తరువాయి

ఇందిరమ్మ ఇండ్లు సక్సెస్ కావాలంటే యువ ఇంజినీర్ల పాత్ర కీలకమన్నారు. ఇందిరమ్మ ఇండ్లకోసం శిక్షణ పూర్తిచేసుకున్న 390 మందియువ అసిస్టెంట్ ఇంజనీర్లంతా ఇందుకు కృషి చేయాలని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలా? ఇతర పార్టీలా అన్ని పార్టీల వారికి.. అర్హులైన పేదలకే ఇండ్లు ఇవ్వాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లు పేదవారికి అందాలంటే అది పేద కుటుంబాల నుంచి వచ్చిన యువ ఇంజనీర్లకే తెలుసన్నారు. ఎవరూ ప్రలోభాలు పెట్టినా డబ్బుకు ఆశపడొద్దని హెచ్చరించారు. 600 చదరపు మీటర్లు లోపే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలని.. ఎక్కు జాగలో ఇళ్లు కడితే తర్వాత వచ్చే డబ్బులు ఇవ్వబోమన్నారు.

మొత్తం నాలుగు దశల్లో నిధులు విడుదల అవుతుందన్నారు పొంగులేటి. గ్రౌండ్ లెవల్ లో ప్రతి ఇంటిని పరిశీలించే బాధ్యత యువ ఇంజనీర్లదేనన్నారు. ప్రతి సోమవారం అర్హులకు ఇందిరమ్మ ఇండ్ల నిధులు రిలీజ్ చేస్తామన్నారు. డబ్బులు రిలీజ్ చేశాక ప్రతి ఇంటిని పరిశీలిస్తామని చెప్పారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌తో ఆలస్యం

మొదటిపేజీ తరువాయి

ఎన్నికల కోడ్ వల్ల ఏప్రిల్ నెలలో సన్న బియ్యం పంపిణీ చేయలేదన్నారు. ఈ నెల ఒకటో తేదీ నుంచి హైదరాబాద్‌లోని 653 రేషన్ షాపులలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభించామని తెలిపారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్పారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలుగా రేషన్ కార్డులు ఇవ్వలేదని.. కనీసం మార్పులు చేర్పులు కూడా చేయలేదని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం కుల గణన సర్వే, ప్రజా వాణి అప్లికేషన్, రెగ్యులర్‌గా ఎమ్మార్వో ఆఫీస్‌ల నుంచి వచ్చిన అప్లికేషన్‌ల ద్వారా రేషన్ కార్డులు ఇచ్చే పక్రియ జరుగుతుందన్నారు. హైదరాబాద్ సమగ్ర అభివృద్ధిపై ముందుకు వెళ్తామన్నారు. హైదరాబాద్ ప్రజలు ఈ సన్న బియ్యం పథకాన్ని ఉపయోగించుకొని ఈ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు.

## హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కులగణన తప్పుడు కులగణన అని విమర్శించారు. కేవలం ఎన్నికల కోసమే కులగణన అనే మాట మాట్లాడారని చెప్పారు. ప్రజల విశ్వాసాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కోల్పోయిందని ఎంపీ డీకే అరుణ విమర్శించారు. మొట్టమొదటి కులగణన 1931లో జరిగిందని ఎంపీ డీకే అరుణ గుర్తుచేశారు. ముస్లింలని బీసీ జాబితాలో చేర్చడం అంటే నిజమైన బీసీలను మోసం చేయడమేనని అన్నారు. 2026లో డీ లిమి-టె-షన్‌కి వెళ్తున్నామని అన్నారు. బీసీలు, ఓసీలకు నిజమైన న్యాయం చేసేది కేవలం ప్రధానమంత్రి నరేంద్రమోదీ మాత్రమేనని చెప్పారు. జనగణనతో పాటు- కులగణన చేయడం ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఒక గొప్ప సంకల్పమని అన్నారు. పార్టీలకు సంబంధం లేకుండా ప్రతి ఒక పేద కుటు-ంబానికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వాలని కోరారు. ఎమ్మెల్యేలతో పాటు-గా ఎంపీలకు కూడా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో కోటాను కల్పించాలని.. ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ రాస్తానని ఎంపీ డీకే అరుణ వెల్లడించారు.

## గొర్రెల స్కామ్ నిందితులను వదలం: సీతక్క

మొదటిపేజీ తరువాయి

గొర్రెల పంపిణీ స్కీములో డబ్బులు తీసుకున్న వారిని ముక్కుపిండి వసూల్ చేస్తామని అన్నారు. తమ ప్రభుత్వంలో ఈ గొర్రెల పథకాన్ని వినుత్నగా అమలు చేస్తామని ప్రకటించారు. రామప్ప వరల్డ్ హెరిటేజ్ కాబట్టి ప్రపంచ దేశాల సుందరీమణులను ఆహ్వానిస్తున్నామని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

## తెలంగాణలో నాలుగు రోజులు వానలే.. హెచ్చరించిన వాతావరణశాఖ..!

మొదటిపేజీ తరువాయి



ఆ తర్వాత గరిష్ఠ ఉష్ణోగ్రతలు స్వల్పంగా తగ్గుతాయని వాతావరణశాఖ తెలిపింది. అదే సమయంలో రాబోయే నాలుగు రోజులు రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ క్రమంలో పలు జిల్లాలకు ఆరెంజ్, మరికొన్ని జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

శనివారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని చెప్పింది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. అలాగే, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వానలు పడుతాయంటూ ఎల్లో హెచ్చరిక జారీ చేసింది. ఆదివారం రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన వానలు పడే అవకాశాలున్నాయని వివరించింది.

అలాగే, మంచిర్యాల, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మల్కాజ్‌గిరి, నాగర్ కర్నూల్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వానలు పడే సూచనలున్నాయని చెప్పింది. ఈ నెల 5న ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయంటూ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. అలాగే, మంగళవారం రాష్ట్రంలోని పలు జిల్లాల్లోనూ వానలు కొనసాగుతాయంటూ ఆయా పలు జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసిందని హైదరాబాద్ ప్రాంతీయ వాతావరణ కేంద్రం.

# వెల్ నెస్ సెంటర్ ను సందర్శించిన కలెక్టర్

**- తగిన సదుపాయాలు కల్పించాలని అధికారులకు ఆదేశం**







**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 03 :** జిల్లా కేంద్రంలోని నగర పాలక సంస్థ పాత భవనంలో కొనసాగుతున్న వెల్ నెస్ సెంటర్ ను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శనివారం సందర్శించారు. నుడా చైర్మన్ కేశ వేణు, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ లతో కలిసి వెల్ నెస్ సెంటర్ లో అందుబాటులో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. ఆరోగ్య పరీక్షలు, చికిత్స కోసం వచ్చే రిటైర్డ్ ఉద్యోగులకు తగు సదుపాయాలు అందుబాటులో ఉండేలా తక్షణ చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా వెయిటింగ్ హాల్ తో పాటు స్త్రీ, పురుషులకు వేర్వేరుగా టాయిలెట్స్, ఔషధాలను పంపిణీ చేసే గదులను అందుబాటులోకి తేవాలని, వెల్ నెస్ సెంటర్ కు ఆనుకుని ఉన్న గదులకు మరమ్మతులు చేయడంతో పాటు కొత్తగా వెయిటింగ్ హాల్ నిర్మించాలని సూచించారు. ఇందుకు అవసరమైన నిధులను మంజూరు చేస్తామని, పనులను సత్వరమే చేపట్టి పూర్తి చేయాలని అన్నారు. వెల్ నెస్ సెంటర్ ద్వారా రిటైర్డ్ ఉద్యోగులకు, పాత్రికేయులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. అనంతరం రిటైర్డ్ ఉద్యోగుల సంఘ భవనాన్ని కలెక్టర్ సందర్శించారు. సమావేశ మందిరం, పార్కింగ్ కోసం స్థలం కేటాయించాలని సంఘ ప్రతినిధులు కోరగా, కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. కలెక్టర్ వెంట నిజామాబాద్ ఇంచార్జి ఆర్డీఓ స్రవంతి, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు రవీందర్ రావు, భూమాగౌడ్, రామ్ మోహన్ రావు తదితరులు ఉన్నారు.

# అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి

**- నీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం**

**- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడి**



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 03 :** ఈ నెల 4వ తేదీన(ఆదివారం) జరగనున్న నీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు జరగనున్ననీట్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నామని అన్నారు. జిల్లాలో 3398 మంది పరీక్షకు హాజరు కానున్నారని, ఈ మేరకు నిజామాబాద్ నగర పాలక సంస్థ పరిధిలో నాలుగు, డిచ్పల్లి, బోధన్ లలో రెండు చొప్పున మొత్తం 8 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని వివరించారు. జిల్లా కేంద్రంలో గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, గోల్ హనుమాన్ సమీపంలోని కస్బాగల్లీలో గల ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, నాగారంలోని మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల/కళాశాలలో నీట్ పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. అలాగే, బోధన్ పట్టణంలో రైల్వే గేట్ సమీపంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో, డిచ్పల్లిలోని తెలంగాణ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల బిల్డింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ కళాశాల బిల్డింగ్ లలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి పరీక్షా కేంద్రానికి ఒక నోడల్ అధికారిని నియమించామని అన్నారు. కాగా, అభ్యర్థులు పరీక్ష ప్రారంభం అయ్యే సమయానికి కనీసం అరగంట ముందే లోనికి చేరుకోవాల్సి ఉన్నందున, నిర్ణీత సమయానికి ముందే కేంద్రాలకు చేరుకునేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. పరీక్ష కేంద్రంలోనికి అభ్యర్థులను ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు మాత్రమే అనుమతిస్తారని అన్నారు. నిర్ణీత సమయం దాటిన తరువాత ఎట్టి పరిస్థితుల్లోనూ పరీక్షా కేంద్రం లోనికి వెళ్లేందుకు అనుమతి ఉండదని స్పష్టం చేశారు. పరీక్ష హాల్ లోనికి వెళ్లే ముందు బయోమెట్రిక్ హాజరు, రిజిస్ట్రేషన్, తనిఖీ వంటి ప్రక్రియలు చేపట్టాల్సి ఉన్నందున అభ్యర్థులు ముందస్తుగానే చేరుకోవాలన్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా అడ్మిట్ కార్డు పైన ఒక పాస్పోర్ట్ సైజ్ ఫోటో, మరొక పోస్ట్ కార్డు సైజు ఫోటోను అతికించాలని అన్నారు. అదనంగా మరొక పాస్పోర్ట్ సైజ్ ఫోటోను, అప్డేటెడ్ ఆధార్ కార్డును, లేటెస్ట్ ఫోటోతో కూడిన ఐ.డి ప్రూఫ్ ను అభ్యర్థులు తమ వెంట తెచ్చుకోవాలని సూచించారు. దివ్యాంగ అభ్యర్థులు వైకల్యాన్ని ధ్రువీకరించే సర్టిఫికెట్లను తీసుకురావాలన్నారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు పెన్నులు, పెన్సిళ్లను, ఇతర ఎలాంటి వస్తువులను ఎట్టి పరిస్థితుల్లోనూ తీసుకురావద్దని సూచించారు. పరీక్షా కేంద్రంలోని అభ్యర్థులకు అక్కడే పెన్నులను సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ఎలక్ట్రానిక్ ఉపకరణాలైన మొబైల్ ఫోన్లు, డిజిటల్ చేతి గడియారాలు, బ్లూటూత్ వంటివి అనుమతించబడవని అన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద సీసీ కెమెరాలను అమర్చడం జరిగిందని, పకడ్బందీ నిఘా నడుమ సజావుగా పరీక్ష జరిగేలా చర్యలు తీసుకున్నామని, పోలీసు బందోబస్తు ఉంటుందని కలెక్టర్ తెలిపారు. నీట్ పరీక్షకు సంబంధించి అభ్యర్థుల సందేహాల నివృత్తి కోసం ఐ.డీ.ఓ.సీలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, 9912192692, 9885975254 నెంబర్లకు ఫోన్ చేసి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని సూచించారు.

# దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 03 :** కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ,ఏఐటీయూసీ అనుబంధం ఆధ్వర్యంలో మెడికల్ కళాశాల సూపరింటెండెంట్ పెద్దోళ్ళ నాగరాజ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ గౌరవాధ్యక్షులు వై.ఓమయ్య,యూనియన్ జిల్లా అధ్యక్షులు పి.సుధాకర్ లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా 2025 మే 20వ తేదీన జాతీయ కార్మిక సంఘాల పిలుపుమేరకు సమ్మె నిర్వహింస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కార్మికులపై పని భారం పెంచే విధంగా 12 గంటల పని విధానంతో పాటు,గతంలో ఉన్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్ లను తెచ్చే ఆలోచనలను విరమించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని కోరారు. మెడికల్ కళాశాలలో బడ్జెట్ ను పెంచి కార్మికులను పెంచాలని,వీటితోపాటు మెడికల్ కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికులకు సంవత్సరానికి 8 జాతీయ పండుగ, ఆర్జిత సెలవులు ఇవ్వాలని నిజామాబాద్ జిల్లా కేంద్ర ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని 1000 పడకలకు పెంచి శానిటేషన్, పేషంట్ కేర్,సెక్యూరిటీ సిబ్బందిని పెంచడంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం పిఆర్సిని వెంటనే ప్రకటించి నూతన వేతనాలు అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు పి.హనుమండ్లు, కవిత పాల్గొన్నారు.

# ఐక్యవేదిక ఆధ్వర్యంలో కరపత్రాల పంపిణీ



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 03 :** తెలంగాణ రాష్ట్రంలో ఈనెల 7 నుండి జరగబోయే అందాల పోటీలకు వ్యతిరేకంగా ఐక్యవేదిక ఆధ్వర్యంలో వార్డులలో శనివారం కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రగతిశీల మహిళా సంఘం అధ్యక్షురాలు గోదావరి,ఐద్వా,మహిళా సంఘం జిల్లా కార్యదర్శి సుజాతఏఐఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షురాలు అంజలి, పిడిస్ యు జిల్లా కమిటీ సభ్యుడు మైపాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాదులో జరగబోయే అందాల పోటీలను రద్దు చేయాలని, ఇదివరకు ఎప్పుడూ జరగని అందాల పోటీలకు ఇప్పుడు ప్రభుత్వం ప్రోత్సహించడం వల్ల తెలంగాణ రాష్ట్రంలో జరగబోతున్నాయని అన్నారు. ఇప్పటికే అనేక రకాల అఘాయిత్యాలు మహిళలపై జరుగుతున్నాయన్నారు. రోజు రోజుకి హింస పెరుగుతున్న క్రమంలో ఈ పోటీలు నిర్వహించడం కరెక్ట్ కాదని.ఈ పోటీ వల్ల ప్రభుత్వానికి ఎలాంటి లాభం లేదని తెలిపారు. పెట్టుబడిదారులకు అమ్మాయిల అర్ధనగ్న ఫోటోలతో. బిజినెస్ చేసుకోవడానికి ఉపయోగపడతాయి తప్ప మరి దేనికి ఉపయోగపడవని అన్నారు. దీన్ని రద్దు చేయాలని. అన్ని మహిళా సంఘాలు కోరుకుంటున్నాయన్నారు.లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు పోరాటాలు నిర్వహిస్తామని. ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి సంధ్య,సునంద,పద్మ,ఐద్వా జి ల్లా కమిటీ సభ్యురాలు మాధవి,కళ తదితరులు పాల్గొన్నారు.

# మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 03 :** దేశ వ్యాప్తంగా జనగణనతో పాటు కుల గణన చేపట్టాలని కేంద్ర మంత్రి మండలి తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాన్ని పురస్కరించుకొని ఖిల్లా రామ్ మందిర్ మండల్ వర్ని చౌరస్తా వద్ద మటం పవన్ ,కల్వే చిరంజీవి ఆధ్వర్యంలో నరేంద్ర మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్రవంతి రెడ్డి,కోడూరు నాగరాజు,బస్సాపూర్ శంకర్,నారాయణ,సాయి వర్ధన్,బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# మేకల మండి కోసం స్థల పరిశీలన



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 03 :** నగరంలోని కసబ్ గల్లీ లోని హైమది మార్కెట్ లో గల మేకల మండి ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. వారికి వేరే స్థలం ఇవ్వాలని కసబ్ గల్లీ వాసులు కోరారు. పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఆదేశానుసారం శనివారం నుడా ఛైర్మెన్ కేశ వేణు,ఆర్డీఓ స్రవంతి,మున్సిపల్ ఆఫీసర్స్,స్థానిక ఎమ్మార్వో బాలరాజ్ లతో స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా కుల పెద్దలతో ఈ స్థలం గురించి చర్చించారు. ?

# జగిత్యాల జిల్లాకు బిఆర్ అంబేద్కర్, మెదక్ జిల్లాకు ఇందిరా గాంధీ పేరు పెట్టాలి

**- అందే మారుతీ బాపూజీ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి**



**మెట్ పల్లి (మన వెలుగు) మే 03 :** భారత రాజ్యాంగ నిర్మాత, భారత ప్రజల ఆశజ్యోతి బిఆర్ అంబేద్కర్ పేరు అంబేద్కర్ జగిత్యాల జిల్లాగా మార్చాలని మరియు మెదక్ జిల్లాకు స్వర్గీయ ఇందిరా గాంధీ మెదక్ జిల్లాగా మార్చాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి అందే మారుతి బాపూజీ కోరారు ఇందిరాగాంధీ ప్రధానమంత్రి పదవిలో ఉన్నప్పుడు మెదక్ పార్లమెంట్ సభ్యురాలుగా ఉన్నారు. కాబట్టి గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశారని కాబట్టి ఇప్పుడైనా ప్రభుత్వం ఆలోచించి జగిత్యాల జిల్లాకు బిఆర్ అంబేద్కర్ పేరు మరియు మెదక్ జిల్లాకు ఇందిరా గాంధీ పేరు పెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు వీరు దేశానికి చేసిన సేవలు గుర్తించి వారికి తగిన గౌరవం ఇవ్వాలని కోరారు

# బీసీ సంక్షేమ సంఘం నాయకుని జన్మదిన వేడుకలు



**జగిత్యాల (మన వెలుగు) మే 03 :** జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, జగిత్యాల జిల్లా ముద్దుబిడ్డ ముసిపట్ల లక్ష్మీనారాయణ జన్మదిన వేడుకలను జగిత్యాల జిల్లా కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో........ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ, బి.సి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, బి.సి యువజన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచందర్, బి.సి మహిళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొండ రోజా (న్యాయవాది), బిసి సంక్షేమ సంఘం సాంస్కృతిక కార్యదర్శి బొమ్మిడి నరేష్ కుమార్, బిసి యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అనుమల్ల సంజయ్ సామ్రాట్, బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు దండుగుల వంశీ, బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షురాలు బండపెల్లి మల్లీశ్వరి, బిసి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు రాపర్తి రవి, యూత్ కో-ఆర్డినేటర్ హృషికేష్, బండపెల్లి నర్సయ్య, బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందిన హెూం గార్డ్ రామచంద్రం కి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు



**జగిత్యాల (మన వెలుగు) మే 03 :** పోలీస్ శాఖలో హెూంగార్డ్ గా గత 34 సంవత్సరాలుగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న రామచంద్రంను శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ భీమ్ రావు పూలమాల వేసి శాలువలతో ఘనంగా సన్మానించారు.పోలీస్ ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారు అన్నారు .సుధీర్ఘకాంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సేవను మరువమని, పదవీవిరమణ చేసిన మీరు కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఐ వేణు పాల్గొన్నారు.

# ఉదయగిరి శీనన్న ఆశయాల సాధన కోసం కృషి చేయాలి

● సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ

జనసముద్రం న్యూస్ భువనగిరి:-ఉదయగిరి శీనన్న ఆశయ సాధన కోసం విద్యార్థి యువకులు కృషి చేయాలని,శీనన్న అడుగుజాడల్లో నడవాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ పిలుపునిచ్చారు.శనివారం రోజున భువనగిరిలోని సుందరయ్య భవనంలో సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ ఉదయగిరి శీనన్న 13వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ముందుగా శీనన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామ్రేడ్ ఉదయగిరి శీనన్న భువనగిరి ప్రాంతంలో సిపిఎం పార్టీలో అనేక ఉద్యమాలు నిర్వహించారు.శీనన్న ఈ



భువనగిరి పట్టణంలో ఎస్ఎఫ్ఐ లో కీలకమైన పాత్ర వహించి,ఎస్ఎఫ్ఐ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడిగా పనిచేశారు.ఎస్ఎఫ్ఐ నిలబెట్టడంలో సహాయశక్తులు కృషి చేయడం జరిగింది.అదేవిధంగా పట్టణ సమస్యలపై అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.పట్టణంలో సిపిఎం పార్టీని నిర్మించడంలో కీలక పాత్ర వహించారు.శ్రీనన్న ఐలు సేవలందించారు.ఆయన మరణం భువనగిరి పట్టణానికి తీరని లోటు కావున శీనన్న యొక్క స్ఫూర్తిని తీసుకొని ఈ తరం విద్యార్థి యువకులు ప్రభుత్వ అవలంబిస్తున్న విధానాలపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.ఆయన మరణం ఇప్పటికీ పట్టణ కమిటీకి తీరని లోటు అని,శీనన్న ఆశ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి మల్లేశం,పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ,పట్టణ కార్యవర్గ సభ్యులు గద్దె నరసన్న,జిల్లా కమిటీ సభ్యులు బోలగాని జయరాములు,పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు,మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య,జిట్టా ధనాపరెడ్డి,కుటుంబ సభ్యులు ఉదయగిరి జగదీష్,మధుమోహన్,రాజు,డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి ఎండి సలీం తదితరులు పాల్గొన్నారు.

# మే 4 నుంచి మే 20 వరకు రామగుండం కస్తూర్బా గాంధీ విద్యాలయంలో వేసవి శిబిరం.... జిల్లా విద్యాశాఖ అధికారి డి మాధవి



మే 4 నుంచి మే 20 వరకు రామగుండం కస్తూర్బా గాంధీ విద్యాలయంలో వేసవి శిబిరం నిర్వహిస్తున్నామని జిల్లా విద్యాశాఖ అధికారి
డి.మాధవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.
రామగుండం కస్తూరిబాబ్ గాంధీ బాలిక విద్యాలయంలో గర్ల్స్ కోసం 15 రోజులపాటు నాలుగు నుంచి 20 వరకు సంగీతం నృత్యం చిత్రలేఖనం కంప్యూటర్ నైపుణ్యాలు అకాడమిక్ ఎన్రిచ్మెంట్ స్పోకెన్ ఇంగ్లీష్ , గణితం, శారీరక అభివృద్ధి, యోగ వంటి వివిధ అంశాలపై శిక్షణ అందించడం జరుగుతుందని అన్నారు
వేసవి శిబిరాన్ని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం విద్యార్థులు వినియోగించుకోవాలని , ఈ అంశాలలో శిక్షణ ఇచ్చేందుకు ఆసక్తి ఉన్నవారు ముందుకు రావచ్చని శిక్షణ ఇచ్చే వారికి గౌరవ వేతనం చెల్లించడం జరుగుతుందని, ఆసక్తి గల వారు 7661023766 నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# విద్యార్థిని సన్మానించిన కలెక్టర్ హనుమంతరావు



జనసముద్రం న్యూస్ సంస్థాన్ నారాయణపురం మండలం కంకణాలగూడేనికి చెందిన విద్యార్థి భరత్ చంద్రను యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సన్మానించారు.గతంలో పదవ తరగతి విద్యార్థుల తలుపు తట్టే కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ విద్యార్థి భరత్ ఇంటికి వెళ్లారు.అతని కుటుంబ పరిస్థితిని చూసి చలించి ఆర్థిక సహాయం అందించారు.చదువుకోవాలని,అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో భరత్ చంద్ర 438 మార్కులు సాధించాడు.దీంతో కలెక్టర్ అతడిని సన్మానించాడు.

# టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ పై చేయి చేసుకున్న బిజెపి కార్పొరేటర్

● కార్పొరేటర్ ని అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్న ఉద్యోగులు



హైదరాబాద్ అబిడ్స్ జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ సర్కిల్ -14 ఆఫీస్ లో మే 2వ తారీఖున శుక్రవారం నాడు విధులు విధి నిర్వహణలో ఉన్న టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ నరేష్, సెక్షన్ మున్షీలపై జాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్ అనే బిజెపి కార్పొరేటర్ చేయి చేసుకున్నాడు. సదురు కార్పొరేటర్ చెప్పినట్టు వినాలని లేదంటే మీపైఅధికారులకు ఫిర్యాదు చేస్తారని దౌర్జన్యానికి దిగాడు. మీరు చెప్పినట్టు చేయడం కుదరదని సదరు టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ చెప్పడంతో నాకే ఎదుగు చెప్తావని సెక్షన్ ఆఫీసర్ పై చేయి చేసుకున్నాడు కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్. అందుకు నిరసనగా నిన్న శనివారం రోజున అబిడ్స్ ఆఫీసులో ఉన్న సర్కిల్ -14,15,16 సెక్షన్స్ కి సంబంధించిన ఉద్యోగులు అందరూ కూడా ధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు మద్దతుగా బి ఎం ఇ యూ యూనియన్ నాయకులు అందరూ కూడా ఉద్యోగులకు మద్దతుగా నిలబడటం జరిగింది. బి ఎం ఇ యూ ప్రెసిడెంట్ ప్రకాష్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్, జోనల్ ప్రెసిడెంట్ మోహనదాస్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉన్నటువంటి ఉద్యోగులపై చేయి చేసుకున్నటువంటి జాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్ అనే బిజెపి కార్పొరేటర్ ని వెంటనే అరెస్ట్ చేయాలి అని డిమాండ్ చేశారు. అతని కార్పొరేట్ పదవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళన ఉధృతం చేస్తామని అన్నారు.

# ఏ కారణంతో అయినా, రైతు మరణిస్తే

**మాజీ మంత్రి హరీష్ రావు ఆగ్రహం**

ఏ కారణంతో అయినా రైతు మరణిస్తే
ఆ కుటుంబం రోడ్డున పడకుండా కాపాడుకోవాలనే ఉద్దేశ్యంతో కేసీఆర్ ప్రారంభించిన రైతు బీమా పథకాన్ని ఏ revanth_anumula ప్రభుత్వం నిర్వీర్యం చేయడం దుర్మార్గం.అన్నారు
ఫిబ్రవరి నెలలోనే చెల్లించాల్సిన రూ. 775 కోట్ల ప్రీమియం మూడు నెలలుగా ప్రభుత్వం చెల్లించకపోవడం శోచనీయం.
ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి, రైతు కుటుంబాలకు శాపంగా మారుతున్నది.
అసలు రాష్ట్రంలో రైతు బీమా పథకం కొనసాగుతున్నదా?
లేదా అటకెక్కించారా అనే అనుమానం కలుగుతుందని
వానాకాలం రైతు బంధు ఎగ్గొట్టారన్నారు
యాసంగి పైసలు ఎప్పుడు ఇస్తారు
అని మేము అసెంబ్లీలో అడిగిన ప్రశ్నకు..
మార్చి 31 లోగా మొత్తం చెల్లిస్తామని చెప్పి మాట తప్పారు. మొత్తంగా రైతు బంధు పథకాన్ని ప్రశ్నార్థకం చేసారన్నారు
రుణమాఫీ హామీ విషయంలో మేము వెంటబడితే దేవుళ్ల మీద ఒట్లు వేసి మాట తప్పారు.
సగం మందికి కూడా రుణమాఫీ చేయకుండా రైతుల ఉసురుపోసుకున్నారన్నారు
ఇప్పుడు రైతు కుటుంబాలకు ధీమా ఇచ్చే రైతు బీమా పథకాన్ని లేకుండా చేస్తున్నారు.
ఇంతకంటే అమానుషం ఏమైనా ఉంటదా? ఇది కచ్చితంగా రైతు వ్యతిరేక ప్రభుత్వమే.నని పాలన గాలికి వదిలేసి గాలి మోటార్లలో చక్కర్లు కొట్టే ముఖ్యమంత్రి, మంత్రులకు రైతు కుటుంబాల కన్నీళ్లు కనిపించడం లేదా? వివిధ కారణాలతో గడిచిన మూడు నెలల్లో సుమారు వందకు పైగా రైతులు చనిపోయినట్లు తెలుస్తోందన్నారు ప్రభుత్వం ప్రీమియం చెల్లించకపోవడంతో ఆయా కుటుంబాలకు రైతు బీమా సాయం అందకుండా పోయిందని ఒకవైపు కుటుంబ పెద్దను కోల్పోయి, మరోవైపు రైతు బీమా అందక ఆ కుటుంబాలు తీవ్ర మానసిక వేదనను అనుభవిస్తున్నాయి. రైతు కుటుంబాలకు ప్రభుత్వమే రూ. 5లక్షలు చెల్లించి, LIC కి పెండింగ్ లో ఉన్న ప్రీమియం తక్షణం కట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏBRSparty పక్షాన డిమాండ్ చేస్తున్నాం.అన్నారు

# ఘట్కేసర్ మున్సిపాలిటీ ఇంచార్జ్ కమిషనర్ ని కలిసిన మాజీ మున్సిపల్ చైర్పర్సన్

● బోర్లు అందుబాటులోకి తీసుకువచ్చి వేసవిలో ప్రజలకు సరిపడా నీరు అందేలా చూడాలి

● మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ పావని జంగయ్య యాదవ్





జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మున్సిపాలిటీకి ఇంచార్జ్ కమిషనర్ గా బాధ్యతలు తీసుకున్న భాస్కర్ రెడ్డిని అయన ఛాంబర్ లో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ఘట్కేసర్ మున్సిపాలిటీ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్.ఈ సందర్భంగా మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతు ఘట్కేసర్ మున్సిపాలిటీలో మంచి నీటి సరఫరా చాలా తగ్గుముఖం పట్టింది అని,పలు వార్డులో ఉన్న బోర్ లు అందుబాటులోకి తీసుకోవచ్చి వేసవిలో ప్రజలకు సరిపడా నీరు అందేలా చూడాలని,అదేవిధంగా పలు వార్డులో రోడ్లు గుంతలు పడి వాహనదారుల రాకపోకలకు ఇబ్బంది అవుతుంది అని,రోడ్లు,వాడాలు శుభ్రం చేపించాలని,చెత్త సేకరణ వాహనాలు పలు వార్డులో సరిగ్గా రావడం లేదు అని,అదేవిధంగా రోడ్డుపై చెత్త వేస్తున్న వారి పై చర్యలు తీసుకోవలని కమిషనర్ కి తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేష్,ఉపాధ్యక్షుడు నాగరాజు ముదిరాజ్,డీసీసీ కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు,మైసమ్మ గుట్ట మాజీ చైర్మన్ చిత్తరి యాదవ్,మాజీ వార్డు మెంబర్ నర్సింగ్ రావు,వెంకట్ నారాయణ,మొయినార్టీ అధ్యక్షుడు ఫరూక్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొక్క సంజీవ రెడ్డి,రఫిక్,ఖయ్యూం,సత్తి రెడ్డి,మల్లేశ్ యాదవ్,సిరాజ్,గోదా గణేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాన్ని తగలబెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు



చింతపల్లి మండల పరిధిలోని కిష్టరాయినీపల్లి గ్రామంలో శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయం ముందు నిలిపి ఉన్న ద్విచక్ర వాహనాన్ని గుర్తుతెలియని వ్యక్తులు దగ్ధం చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చెందిన మోర శ్రీరాములు తన ద్విచక్ర వాహనమైన పల్సర్ బైక్ TS 05E6181 నెంబర్ గల వాహనాన్ని శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు రోజు మాదిరిగానే నిలిపి ఉంచాడు. రాత్రి ఒంటిగంట సమయంలో అతని తండ్రి అయిన మోర రామచంద్ర బహిర్భూమికి వెళ్దామని బయటకు వచ్చి చూడగా గ్రామపంచాయతీ కార్యాలయం ముందు నిలిపి ఉంచిన వాహనం మంటల్లో కాలిపోతుండడం గమనించి మోర శ్రీరాములుకి చెప్పగా వచ్చి మంటలను ఆర్పి వేశాడు. మోర శ్రీరాములు చింతపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై బి యాదయ్య తెలియజేశారు.

# పేద మధ్యతరగతి ప్రజలను లక్ష్యంగా చేసుకొని అమలు చేస్తున్నదే తెలంగాణ ప్రభుత్వ పథకాలు

కూకట్పల్లి తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏ పథకమైన పేద మధ్యతరగతి ప్రజలను లక్ష్యంగా చేసుకొని అమలు చేస్తున్నదేనని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో మన కాంగ్రెస్ ప్రభుత్వం మూడు కోట్ల మందికి సన్న బియ్యం అందించడం గొప్ప సాహసోపేత నిర్ణయం అని కొనియాడారు. నియోజకవర్గ పరిధిలోని బేగంపేట ప్రకాష్ నగర్ లో శనివారం విశాల్ సుదం కోఆర్డినేటర్ ఆధ్వర్యంలో రమేష్ సన్న బియ్యం పథకాన్ని లబ్ధిదారులకు స్థానిక నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమాన్ని జోడు గుర్రాల్లా భావిస్తూ ప్రభుత్వ పథకాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు దగ్గర్నుంచి కులగణన చేపట్టడం వరకు రేవంత్ రెడ్డి దేశానికి ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్, టోచర్ ,నర్సింగ్ రావు ,అరుణ్, పర్వేజ్ ,మోయిజ్, కరుణాకర్, బాల తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్లను పరిశీలించిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పోరిక సాయి శంకర్



మహబూబాబాద్ జిల్లాభద్రాచలం పట్టణ కేంద్రంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ సహకారంతో భద్రాద్రి పట్టణ అభివృద్ధి కోసం పలు సీసీ రోడ్లు మరియు సైడ్ కాలువలు పనులను పరిశీలించిన తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు పోరిక సాయి శంకర్ వారి వెంట మాజీ గ్రంథాలయ చైర్మన్ బోగాల శ్రీనివాస్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు ఎదారి ప్రదీప్,ఓబీసీ సెల్ పట్టణ అధ్యక్షులు సూరంపూడి రాంప్రసాద్,జిందా ఖాన్,ప్రశాంత్,మహబూబాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు వంశీ నాయక్,బయ్యారం పిఎసిఎస్ డైరెక్టర్ జూలకంటి సీతారాం రెడ్డి,రామ్ రెడ్డి తదితరులు ఉన్నారు...

# యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలి

● మానుకోట ఎమ్మెల్యే డా:మురళి నాయక్




మహబూబాబాద్ జిల్లా యువత వారి భవిష్యత్తు మరియు దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, జిల్లా వ్యాప్తంగా మాదకద్రవ్యాల పై ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ చేపట్టనున్న కార్యక్రమం అభినందనీయమని మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ పేర్కొన్నారు. శనివారం నాడు క్యాంప్ కార్యాలయంలో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చేపట్టనున్న మాదకద్రవ్యాలు, గుట్కా వ్యతిరేక పోస్టర్లను బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు షౠతన రామరాజు తో కలిసి ఆవిష్కరించారు. యువత మాదకద్రవ్యాలకు బానిసలై భౌతికంగా మానసికంగా క్షీణించి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఇది ఒక సామాజిక సమస్యగా దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాల బానిసత్వంతో నేర ప్రవృత్తి పెరిగిపోవడంతో పాటు, చదువు ఉద్యోగం లాంటి లక్ష్యాలకు దూరమవుతున్నారని, మాదకద్రవ్యాల నిలువ, సరఫరా, రవాణా ప్రక్రియలో ఎవరైతే భాగస్వాములు అవుతారో వారికి కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. మాదకద్రవ్యాలు మత్తుపదార్థాల వ్యతిరేక సదస్సుల నిర్వహణలో ప్రభుత్వ సహకారం తప్పనిసరిగా ఉంటుందని మన జిల్లాను డ్రగ్స్ మరియు గుట్కారహిత జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని డాక్టర్ మురళి నాయక్ కోరారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు వేముల వెంకన్న, భారతి చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ ఆడెపు రాజేంద్రప్రసాద్ , శ్రీనివాస్, భగవాన్ రెడ్డి, సుధీర్, శ్యామ్, రంగారెడ్డి తదితరులు పాల్గొనగా, అనంతరం డ్రగ్స్,గుట్కా, మాదకద్రవ్యాలపై రూపొందించిన పోస్టర్లు కరపత్రాలను ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ఆవిష్కరించారు.

# ఆర్టీసీ సమ్మె కేసులు ఎత్తివేయించండి

**- ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు విజ్ఞప్తి**

**జగిత్యాల (మన వెలుగు) మే 03 :**



తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ కార్మికులు 2019 లో నిర్వహించిన సమ్మె కాలం నాటి అక్రమ కేసులను ఈ ప్రభుత్వం ద్వారా ఎత్తివేయించాలని ప్రముఖ ఉద్యమ కారులు మహంకాళి రాజన్న, చుక్క గంగారెడ్డి లు జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ కు శనివారం విజ్ఞప్తి చేశారు. జగిత్యాల పట్టణ పోలీసులు అక్రమంగా ఎలాంటి నేరాలు చేయకపోయినా ఆర్టీసీ కార్మికులపై, ఉద్యమకారులపై తప్పుడు కేసులు నమోదు చేశారని వారు ఎమ్మెల్యే కు వివరించారు. అప్పటి పోలీస్ అధికారులు పెట్టిన మూడు అక్రమ కేసుల ద్వారా మొత్తం 43 మంది గత ఐదు ఏండ్లుగా జగిత్యాల కోర్టుకు హాజరవుతున్నారని వారు తెలిపారు. ఈ ప్రభుత్వం ద్వారా ప్రత్యేక జీవో జారీ చేయించి ఇట్టి అక్రమ కేసులను ఎత్తి వేయించాలని వారు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను కోరారు.

# మరోమారు జోడీ కట్టబోతున్న రష్మిక,విజయ్





ఆన్‌స్క్రీన్‌పై కొన్ని జోడీలకు ప్రత్యేకమైన ఫ్యాన్స్ ఉంటారు. అలాంటి ఓ జోడీనే విజయ్ దేవరకొండ- రష్మికలదని చెప్పవచ్చు. వీరిద్దరూ కలిసి వెండితెరపై రెండుసార్లు సందడి చేశారు. వీరిద్దరూ కలిసి 'గీత గోవిందం'లో నటించి మంచి ఆన్‌స్క్రీన్ పెయిర్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ సినిమా సూపర్ హిట్‌గా నిలిచింది. దీని తర్వాత 'డియర్ కామ్రేడ్'తో అలరించారు. ఈ చిత్రం కమర్షియల్‌గా హిట్ కాకపోయినప్పటికీ యూత్‌కు బాగా కనెక్ట్ అయింది. కెరీర్‌లో ఎన్ని సినిమాలు చేసినా ఈ చిత్రం వారికెంతో ప్రత్యేకమని గతంలో విజయ్, రష్మిక ఇద్దరూ వెల్లడించారు.ఇప్పుడు ఈ జోడీ మరోసారి ప్రేక్షకులను పలకరించనున్నట్లు వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. తాజాగా మైత్రీ మూవీస్ పెట్టిన ఓ పోస్ట్‌కు రష్మిక రిలపై ఇవ్వడంతో ఆ వార్తలకు బలం చేకూరింది. విజయ్ దేవరకొండ ప్రస్తుతం 'కింగ్‌డమ్'తో బిజీగా ఉన్నారు. దీనితో పాటు ఆయన మరో చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణంలో రూపొందనున్న ఈ పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్ వచ్చే నెల నుంచి హైదరాబాద్‌లో చిత్రీకరణ ప్రారంభించుకోనుందని సమాచారం. ఇప్పుడీ చిత్రంలో విజయ్ సరసన రష్మిక నటించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. దీనిపై నిర్మాణసంస్థ ఓ పోస్ట్ పెట్టింది. వేచి చూద్దాం అని అర్థం వచ్చేలా ఉంది. దీనికి రష్మిక ఓకే..' అంటూ నవ్వుతున్న ఎమోజీలను పోస్ట్ చేశారు. దీంతో వీరిద్దరి జోడీ ఖరారైందని అభిమానులు భావిస్తున్నారు. ఇదే నిజమైతే ముచ్చటగా మూడోసారి ఈ జోడీని చూడొచ్చని సంబరపడుతున్నారు.





# చిరు సరసన మరోమారు నయనతార

## అనిల్ రావిపూడి చిత్రం కోసం ప్రయత్నాలు

చిరంజీవి, అనిల్ రావిపూడి కలయికలో వస్తున్న చిత్రంపై అనేకానేక ఊహాగానాలు వస్తున్నాయి. ఇందులో చిరుకు సరసన నయనతారను తీసుకుంటున్నట్లు వార్తలు వచ్చాయి. అనిల్ రావిపూడి దర్శకత్వం వహించనున్న ఈ సినిమాని సాహు గారపాటి, సుస్మిత కొణిదెల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే లాంఛనంగా ప్రారంభమైన ఈ చిత్రం ఇప్పుడు రెగ్యులర్ చిత్రీకరణకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలోనే మిగిలిన ప్రధాన తారాగణాన్ని ఖరారు చేసే పనిలో చిత్రబృందం పడింది. ఇందులో చిరుకు జోడీగా ఇద్దరు కథానాయికలు కనిపించనున్నట్లు- ఇప్పటికే వార్తలొచ్చాయి. కాగా, అందులో ఓ నాయిక పాత్ర కోసం నటి నయనతారను తీసుకునేందుకు చిత్ర వర్గాలు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే ఈ విషయమై నయన్‌తో చర్చలు జరుగుతున్నట్లు తెలిసింది. అన్నీ అనుకున్నట్లు- జరిగితే ఇది చిరు - నయన్‌ల కాంబోలో హ్యాట్రిక్ సినిమా కానుంది. వీళ్లిద్దరూ గతంలో 'సైరా నరసింహారెడ్డి', 'గాడ్ ఫాదర్' సినిమాల్లో కలిసి సందడి చేశారు. ఇక ఈ చిత్రంలో మరో పాత్ర కోసం ఓ యువ నాయికను ఖరారు చేయనున్నారు. వినోదం, యాక్షన్, కుటుంబ అంశాలతో అల్లుకున్న కథతో రూపొందనున్న చిత్రమిది. చిరంజీవి దీంట్లో శివ శంకర వరప్రసాద్‌గా తన ఒరిజినల్ పేరుతో ఉన్న పాత్రలో కనిపించనున్నారు. హీరో వెంకటేశ్ ఓ ప్రత్యేక పాత్రలో సందడి చేయనున్నారు. దీనికి భీమ్స్ సిసిరోలియో సంగీతమందిస్తున్నారు.

# శ్రీలీలకు మరో లక్కీ ఛాన్స్



ఒక్కప్పుడు ఐటమ్ సాంగ్స్ కోసం సెపరేట్ గా కొంత మంది హాట్ బ్యూటీలు ఉండే వారు. లేదంటే సెపరేట్‌గా కొంత మోడల్స్ అని ఐటెం గర్ల్స్ అని విదేశాల నుంచి తెల్ల తోలు బ్యూటీలని దింపే వారు. ఎందుకంటే హీరోయిన్‌లు ఇలాంటి పాటలు చేయడానికి నిరకరించేవారు. కానీ ప్రజంట్ స్టార్ హీరోయిన్స్ మాత్రం ఐటెం సాంగ్స్ చేసేందుకు ఏ మాత్రం వెనకాడడం లేదు. క్రేజ్‌కి క్రేజ్, రెమ్యునరేషన్‌కి రెమ్యునరేషన్ వస్తుండడంతో అసలు వదులుకోవడం లేదు. ఇందులో భాగంగా తాజాగా టాలీవుడ్ యంగ్ హీరోయిన్ శ్రీలీల.. మరో స్టార్ హీరోతో ఐటెం సాంగ్ చేసే ఛాన్స్ దక్కిందట. మెగా హీరో రామ్ చరణ్ నటిస్తున్న క్రేజీ ప్రాజెక్ట్ 'పెద్ది'. ఉప్పెన' ఫేమ్ సానా బుచ్చిబాబు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని వ్రిద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్, మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్లు సంయుక్తంగా భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నాయి. బాలీవుడ్ బ్యూటీ జాన్వీకపూర్ హీరోయిన్ గా నటిస్తుండగా, ఇందులో కన్నడ స్టార్ శివరాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు శర్మ తదితరులు కీలక పాత్రలో కనిపించనున్నారు. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. అయితే తాజా సమాచారం ప్రకారం ఇందులో ఓ మాస్ స్పెషల్ సాంగ్ ప్లాన్ చేస్తున్నాడట బుచ్చిబాబు. దీని కోసం రామ్ చరణ్ సరసన శ్రీ లీల స్టెప్పులు చేయబోతోందట. ఈ ఫుల్ ఎనర్జిటిక్ మాస్ సాంగ్‌తో థియేటర్ దద్దరిల్లేలా చేయనుందట శ్రీలీల. ఈ వార్తల్లో ఎంత వరకు నిజం ఉందో తేలినప్పటికీ ప్రజంట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.



# కార్తి వరుస సీక్వెల్స్ అప్డేట్..

## ఈ సినిమాలకు ఆడియన్స్ లో భారీ హైప్

నాని హీరోగా వచ్చిన 'హిట్ 3'చిత్రం క్లైమాక్స్‌లో కనిపించి సర్‌ప్రైజ్ చేశాడు కార్తి. ఏసీపీ వీరప్పన్ పాత్రలో కనిపించిన కార్తి.. 'హిట్'ఫ్రాంచైజీలో రాబోయే నాలుగు భాగంలో హీరోగా నటించడం దాదాపు కన్‌ఫర్మ్ అయినట్టే. ఈ ఫ్రాంఛైజీలో ఇప్పటి వరకూ నటించిన వాళ్లంతా టాలీవుడ్ హీరోలే.హిట్ 1లో విశ్వక్సేన్, హిట్ 2లో అడవి శేష్, హిట్ 3లో నాని నటించారు. ఇపుడు కార్తి ఎంట్రీ విశేషం అని చెప్పుకోవాలి. హిట్ 4 కోసం ఓ మర్డర్ మిస్టరీ కూడా సిద్ధంగా ఉన్నట్లు దర్శకుడు శైలేష్ కొలను, హిట్ 3 చివర్లో కార్తీ ఇంట్రడక్షన్ తో కన్ఫామ్ చేశాడు.మరోవైపు తమిళంలో బ్యాక్ టు బ్యాక్ సీక్వెల్స్‌లో నటిస్తున్నాడు కార్తి. ప్రస్తుతం 'సర్దార్'సీక్వెల్ షూటింగ్ జరుగుతోంది. ఇది పూర్తవగానే 'ఖైదీ 2'లో నటించబోతున్నాడు. తాజాగా ఈ విషయంపై దర్శకుడు లోకేష్ కనగరాజ్ క్లారిటీ ఇచ్చాడు. ప్రస్తుతం రజినీకాంత్‌తో 'కూలి'తీస్తున్న లోకేష్.. తన నెక్స్ ప్రాజెక్ట్ 'ఖైదీ 2' అని స్పష్టం చేశాడు. ఈ ఏడాది సెకెండాఫ్ లో ఈ సినిమా సెట్స్‌కు వెళ్లబోతోంది.మరోవైపు కార్తి పోలీస్ ఆఫీసర్‌గా నటించిన 'ఖాకీ'చిత్రానికి కూడా సీక్వెల్ తెరకెక్కబోతోంది. దర్శకుడు వినోద్ ఈ ప్రాజెక్ట్‌పై వర్క్ చేస్తున్నాడు. ఇప్పుడిక 'హిట్ 4'కూడా ఈ లిస్ట్‌లో చేరింది. మొత్తానికి వరుస సీక్వెల్ సినిమాలలో చేయబోతున్నాడు కార్తి.


# చిక్కుల్లో గాయకుడు సోనూ నిగమ్



ప్రముఖ గాయకుడు సోనూ నిగమ్ (చిక్కుల్లో పడ్డారు. ఇటీవల బెంగుళూర్‌లో జరిగిన ఓ ప్రదర్శనలో పలహల్గామ్ ఘటనపై అనుచితంగా నోరు పారేసుకున్నాడు. దీంతో ఇప్పుడు అతనిపై అంతా మండిపడుతున్నారు. అక్కడ ఓ అభిమాని తనతో దురుసుగా ప్రవర్తించాడని ఆయన వెల్లడించారు.సోనూ నిగమ్ వేదికపై పాటలు పాడుతున్న సమయంలో ఓ అభిమాని కన్నడలోనే పాడాలంటూ డిమాండ్ చేశాడు. దీంతో సహనం కోల్పోయిన సోనూ పాటలు పాడడం ఆపేసి కన్నడ ప్రేక్షకులను ఉద్దేశించి మాట్లాడారు. పహల్గాం విషాదాన్ని ప్రస్తావించారు. 'పహల్గాంలో ఏం జరిగిందో దానికి ఇదే కారణం. కచ్చితంగా ఇదే.. ఇప్పుడు మీరు ఏం చేశారో అలాంటి కారణంగా ఆ దాడి జరిగింది. డిమాండ్ చేసే ముందు కనీసం మీ ముందు ఎవరున్నారో చూడండి' అని ఘాటు-గా స్పందించారు. సోనూ భాషను ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేసినప్పటికీ కొందరి మనోభావాలు దెబ్బతిన్నాయి. దీంతో ఆయన భాషా విద్వేషాన్ని రెచ్చగొట్టారని కన్నడ ప్రజలు అసహనం వ్యక్తంచేస్తున్నారు. ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. సింగర్‌పై కొంతమంది ఆడియన్స్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు- సమాచారం.

## ప్యారడైజ్ షూటింగ్ ప్రారంభం

# నాని లేకుండానే చిన్ననాటి ఘటనలపై షూట్





నాని హీరోగా నటించిన హిట్ థర్డ్ కేస్ అద్భుతమైన వసూళ్లు సాధిస్తూ దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. మొదటి రోజు 43 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ సాధించిన ఈ చిత్రం, రెండో రోజు 29 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్స్ రాబట్టినట్లు- ప్రచారం జరుగుతోంది. ఆ సంగతి పక్కన పెడితే, ది ప్యారడైజ్ షూటింగ్ నుంచి ప్రారంభమైంది. అయితే, ఇంకా హిట్ ప్రమోషన్స్‌లో బిజీగా ఉండడంతో నాని షూట్‌లో పాల్గొనడం లేదు. ఈ నేపథ్యంలోనే నాని చిన్ననాటి ఎపిసోడ్ షూట్ చేస్తున్నట్లు తెలుస్తోంది. నాని అమెరికా ప్రమోషన్స్ కోసం వెళ్లారు. ఆయన అమెరికా నుంచి తిరిగి వచ్చి కొంత రెస్ట్ తీసుకోబోతున్నాడు. ఆ తర్వాత నాని కూడా ఈ షూట్‌లో జాయిన్ కాబోతున్నాడని, 18 నుంచి జరగబోయే షూట్‌లో పాల్గొనబోతున్నట్లు- తెలుస్తోంది. ఇక ముందుగా టాకీ పార్ట్ కొంత షూట్ చేయబోతున్నట్లు తెలుస్తోంది. శ్రీకాంత్ ఓదెల డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రం మీద భారీ అంచనాలు ఉన్నాయి. రిలీజ్ చేసిన గ్లింప్స్‌తోనే ఒక్కసారిగా ఈ సినిమా మీద అన్ని వర్గాల్లో చర్చ మొదలైంది. సికిందరాబాద్ ప్యారడైజ్ ప్రాంతం నేపథ్యంలో ఈ కథ సాగుతున్నట్లు- ప్రచారం జరుగుతోంది. ఒక రకంగా రియల్ ఇన్సిడెంట్స్‌ని బేస్ చేసుకుని కథ రాసుకున్నట్లు- కూడా ప్రచారం జరుగుతోంది, కానీ దీనికి సంబంధించిన అధికారిక క్లారిటీ- ఇంకా లేదు. ఈ చిత్రాన్ని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమాను సహనిర్మాణం చేసేందుకు సరిగమ సంస్థ కూడా రంగంలోకి దిగినట్లు చెబుతున్నారు.